రూ. 23 వేల లాభం చూపించి..

రూ. 14 లక్షలు కొట్టేశారు

పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ప్రైవేట్ ఉద్యోగికి సైబర్-ఛీటర్స్ టోకరా

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): స్క్రీన్‌పై లాభాలు చూపిస్తారు. విత్ డ్రా చేసుకుందామంటే నయాపైసా కూడా రాదు. ఇదే సైబర్ నేరగాళ్ల ఎత్తుగడ. ఈ వ్యూహంతోనే పార్ట్‌టైం పేరుతో, ఇన్‌వెస్ట్ మెంట్‌ల పేరుతో అటు అమాయకులను, ఇటు అత్యాశ పరులను మోసం చేస్తున్నారు. పార్ట్‌టైమ్ ఉద్యోగంతో రోజు వారిగా రూ. వెయ్యి నుంచి రూ. 3 వేల వరకు సంపాదించవచ్చంటూ రూ. 23 వేల లాభం ఆశ చూపిన సైబర్‌నేరగాళ్లు ఓ ప్రైవేట్ ఉద్యోగికి రూ. 14 లక్షలు టోకరా వేశారు. దమ్మాయిగూడెంకు చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగికి వాట్సాప్‌కు బ్రాండ్‌మార్క్ ఆసోసియేట్ ప్రైవేట్ లిమిటెడ్ నుంచి అతిథి గుప్త పేరుతో ఒక మేసేజ్ వచ్చింది. పార్ట్‌టైమ్ జాబ్‌లో హోటల్స్‌కు సంబంధించి గూగుల్‌లో రివ్యూస్ రాయాలని, దాని ద్వారా రోజుకు రూ. 3 వేల వరకు సంపాదివచ్చంటూ సూచించారు. అయితే దీనికి కొన్ని టాస్క్‌లుంటాయని, ఆ టాస్క్‌లను పూర్తి చేస్తూ వెళ్లే భారీ సంపాదన ఉంటుందంటూ సూచనలు చేశారు. మొదట వందల్లో లాభాలు సూచించారు. తరువాత బిట్‌కాయిన్‌లో ట్రేడింగ్ చేస్తే భారీ లాభాలొస్తున్నాయని, మొదట కొంత ఇన్వెస్ట్ చేయండి, అందులో లాభాలు వచ్చిన తరువాత నమ్మకం ఉంటే మరింత పెట్టుబడి పెట్టడంటూ ఒక యాప్ లింక్‌ను డౌన్‌లోడ్ చేయించారు. మొదట తక్కువ మొత్తం పెట్టుబడి పెట్టడంతో లాభాలు వచ్చాయి. దీంతో అది నిజమని నమ్మిన బాధితుడు లక్షల్లో పెట్టుబడిపెడుతూ వెళ్లాడు. అయితే స్క్రీన్‌పై లాభాలు కన్పించినా వాటిని విత్‌డ్రా చేసుకునే వీలు లేకుండా పోయింది. ఇలా రూ. 14, 24,004 పెట్టుబడి పెట్టగా సైబర్‌నేరగాళ్లు రూ. 23120 లాభం అంటూ ఇచ్చారు, ఇలా మొత్తం మీద రూ. 14,00,884 నష్ట పోయిన తరువాత తేరుకున్న బాధితుడు ఇదంతా మోసమని గుర్తించి రాచకొండ సైబర్‌క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగం ఇప్పిస్తానంటూ 3 లక్షల టోకరా

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19 : ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఓ యువతి వద్ద ఒక వ్యక్తి డబ్బులు వసూలు చేసి మోసం చేశాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని ఎన్టీఆర్ జిల్లా కోనూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎం. జానకి (24) ప్రస్తుతం బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని సీహెచ్ఎస్ న్యూరో గర్ల్స్ హాస్టల్లో నివాసం ఉంటున్నది. ఉద్యోగ ప్రయత్నాల్లో ఉండగా, ఆమె బంధువుల ద్వారా మాధవి అనే మహిళ పరిచయమైంది. తనకు తాను కన్సల్టెన్సీ ఏజెంట్ గా చెప్పుకొచ్చింది. దీంతో ఆమె మాటలను నమ్మిన జానకి రూ.3.30 లక్షలు ఆన్లైన్లో పంపించింది. ఎంతకూ ఉద్యోగం ఇప్పించకపోగా, డబ్బులు అడిగితే రేపు, మాపు అంటూ దాటవేస్తూ వస్తోంది. ఒక సారి ఒత్తిడి చేయడంతో ఆత్మహత్యకు పాల్పడుతానని బెదిరించింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

అయినా.. అప్రమత్తం కావడం లేదు

సైబర్ నేరగాళ్ల మెసేజ్‌ల వలలో పడి లక్షలు కోల్పోతున్న బాధితులు

ఎంత ప్రచారం చేస్తున్నా తగ్గని మోసాలు

పార్ట్‌టైమ్ జాబ్ పేరుతో వల.. భారీగా మోసాలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ): సైబర్‌నేరాలను కట్టడి చేయడానికి సెల్‌ఫోన్ కాలర్ ట్యూన్.. టీవీలు.. సోషల్‌మీడియాల ప్రకటనలతో అవగాహన కల్పిస్తున్నా నేరాలు మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు.. మారుమూల ప్రాంతాలల్లో కూడా ఈ మోసాల పరంపర నడుస్తున్నది. రాచకొండ కమిషనరేట్ పరిధిలోని పార్ట్‌టైమ్ ఉద్యోగాల పేరుతో వాట్సాప్‌లకు వస్తున్న మేసేజ్‌లు చూసి మోసపోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతున్నది. ప్రతి రోజు లక్షల రూపాయలు పొగొట్టుకొని బాధితులు సైబర్‌ఠాణాలో ఫిర్యాదు చేస్తున్నారు. అదే సెల్‌ఫోన్‌తో ఇతరులకు ఫోన్ చేస్తున్న సమయంలో పార్ట్‌టైమ్, పెట్టుబడుల పేరుతో వచ్చే మేసేజ్‌లు, ప్రకటనలను చూసి మోసపోవద్దంటూ కాలర్ ట్యూన్‌లో సమాచారం వస్తున్నా... ఆ విషయాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా అదే సెల్‌ఫోన్‌లో వచ్చే మేసేజ్‌లకు స్పందించి బాధితులు మోసపోతున్నారు.

- మల్కాజిగిరికి చెందిన ఒక ప్రైవేట్ ఉద్యోగికి బ్రాండ్ మార్క్ అసోసియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో ఒక మేసేజ్ వచ్చింది, హోటల్స్, రెస్టారెంట్స్‌కు సంబంధించి గూగుల్ రివ్యూస్ రాస్తే ప్రతి రోజు రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకు సంపాదించవచ్చంటూ మేసేజ్ పంపించారు. ప్రతి రివ్యూకు రూ. 120 సంపాదించవచ్చంటూ నమ్మించి నమ్మకం కోసం మొదట కొంత డబ్బు చెల్లించారు. ఆ తరుఉవాత పెట్టుబడి పెడితే ఎక్కువ లాభాలు ఇస్తామంటూ నమ్మిస్తూ దఫ దఫాలుగా రూ. 15.42 లక్షలు లాగేశారు.
- మల్కాజిగిరికి చెందిన ఒక గృహిణి సెల్‌ఫోన్‌కు ఫ్లైప్ సైడ్ గ్లోబల్ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుంచి వీన ఖాత్రి అనే పేరుతో ఒక మేసేజ్ వచ్చింది, పార్ట్‌టైమ్ ఉద్యోగాలున్నాయి, మీరు ప్రతి రోజు రూ. వెయ్యి నుంచి రూ. 3 వేల వరకు సంపాదించుకునే అవకాశముంది, గుగూల్ రివ్యూస్ రాస్తే చాలు, ఒక రివ్యూకు రూ. 150 చెల్లిస్తామని ఆ మేసేజ్‌లో పేర్కొన్నారు. దీనికి అంగీకరించిన బాధితురాలు మొదటి సారి గూగుల్ రివ్యూ రాసి రూ.150 పొందింది. రూ. 1000 చెల్లిస్తే ఒకో రివ్యూకు రూ. 400 ఇస్తామంటూ సూచించడంతో వెయ్యి చెల్లించింది. ఆ తరువాత మీరు పెట్టుబడి పెంచితే లాభాలు ఎక్కువగా ఇస్తామంటూ నమ్మించి దఫ దఫాలుగా ఆమె వద్ద నుంచి రూ. 2.21 లక్షలు వసూలు చేసి, మోసం చేశారు.
- ఇంజాపూర్‌కు చెందిన ఒక విద్యార్థికి ట్రాక్సిన్ టెక్నాలజీస్ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్ ఇస్తుందని, గూగుల్ రివ్యూస్ రాస్తే రూ. వెయ్యి నుంచి రూ. 3 వేల వరకు రోజు వారిగా సంపాదించవచ్చంటూ మేసేజ్ పంపించారు.ఆ మేసేజ్‌కు ఆకర్షితుడైన విద్యార్థి నేరగాళ్లు పంపించిన లింక్‌ను క్లిక్ చేసి ఒక యాప్‌ను డౌన్‌లోడ్ చేశాడు. ఆ తరువాత మీరు కొన్ని టాస్క్‌లు పూర్తి చేస్తే భారీగా డబ్బు సంపాదించవచ్చని, క్రిప్టో కరెన్సీలో ఆ పెట్టుబడి పెట్టాలంటూ సూచించారు. మీరు పెట్టుబడి పెట్టే మొత్తానికి వచ్చే లాభాలు మీకు స్క్రీన్‌పై ఎప్పటికప్పుడు డిస్‌ప్లే అవుతుంటాయని చెప్పాడు. దీంతో బాధితుడు దఫ దఫాలుగా రూ. 3.25 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయాడు.

పాతనగరానికి దగ్గరగా ఉన్న మహేశ్వరం జోన్‌లోని పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పర్యటించారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా స్థానికంగా ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు.

తుది దశకు చేరుకున్న అంబర్‌పేట ఫ్లై ఓవర్ నిర్మాణం

కారులో సౌండ్ ఎక్కువొస్తుందని..

మెహిదీపట్నం ఫిబ్రవరి 19: కారులో విపరీతంగా సౌండ్ పెట్టుకొని ప్రయాణిస్తున్నాడనే జరిగిన ఘర్షణలో ఇద్దరు వ్యక్తులు కొట్టుకోగా వారిలో ఒకరు మరణించారు. అందుకు కారణమైన నిందితుడిని పోలీసులు బుధవారం అరెస్టు చేశారు. లంగర్ హౌస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోల్కొండకు చెందిన ఖిజ ర్ అలియాస్ ఇబ్రహీం అలీ(35) రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. ఫిబ్రవరి 15 తెల్లవారుజామున తన కారులో నానల్ నగర్ నుంచి ఇంటికి వస్తుండగా ఆలీవ్ హాస్పిటల్ సమీపంలో సంగారెడ్డికి చెందిన బొగ్దాది అనే వ్యక్తితో కారులో సౌండ్ విషయంలో గొడవ జరిగింది. ఈ క్రమంలో కిజర్ పై బొగ్దాది తీవ్రంగా దాడి చేసి కొట్టాడు. గాయాలతో కిజర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ నేపథ్యంలో దక్షిణా తూర్పు మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు బొగ్దాది ని పట్టుకొని లంగరహౌజ్ పోలీస్ ల కు అప్పగించారు.కేసు దర్యాప్తులో ఉంది.

కోర్టుకు రేవంత్ గైర్హాజరు

5కు విచారణ వాయిదా

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, ఫిబ్రవరి 19 (నమస్తే తెలంగాణ) : భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం వేంకటేశ్వర్లు దాఖలు చేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు విచారణకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డి కోర్టుకు హాజరు కాలేదు. రేవంత్ తరఫున న్యాయవాది గైర్హాజరు పిటిషన్ దాఖలు చేయడంతో వచ్చే నెల 5కు విచారణ వాయిదా వేస్తూ ప్రజాప్రతినిధుల కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. రిజర్వేషన్ల అమలుకు అడ్డంకిగా బీజేపీ పావులుకదుపుతున్నదని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ బహిరంగసభలో రేవంత్ చేసిన ప్రసంగం వల్ల తమ పార్టీ పరువు ప్రతిష్ఠకు భంగం కలిగించిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు దారుడి వాంగ్మూలంతో పాటు సాక్షుల వాంగ్మూలాల్ని నమోదు చేసిన కోర్టు తీర్పును రిజర్వు చేసింది. బహిరంగ సభలో మాట్లాడిన ప్రసంగానికి చెందిన ప్రముఖ పత్రికల్లో వచ్చిన వార్తల క్లిప్పింగ్‌లను, విడియో పెన్‌డ్రైవ్‌ను కోర్టుకు సమర్పించారు.

కానిస్టేబుల్‌పై దాడి.. జైలుశిక్ష

ఖైరతాబాద్, ఫిబ్రవరి 19 : కానిస్టేబుల్ పై దాడి కేసులో ఇద్దరు మహిళలకు కోర్టు జైలు శిక్ష విధించింది. పంజాగుట్ట పోలీసుల కథనం ప్రకారం.... 2017లో ఎర్రమంజిల్ బస్టాప్ వద్ద రాజేంద్రనగర్ మైలార్దేవ్‌పల్లి అక్బర్ కాలనీకి చెందిన ఇద్దరు మహిళలు విరులను ఆకర్షించేందుకు అసభ్యంగా ప్రవర్తిస్తుండడంతో స్థానికులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారిని అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన కానిస్టేబుల్ వి. కిశోర్ పై రాళ్లతో దాడి చేయగా ఆయన గాయపడ్డాడు. ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పంజాగుట్ట పోలీసులు నిందితురాలిద్దరిని కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ అనంతరం నాంపల్లి కోర్టు నాల్గవ అదనపు సెషన్స్ జడ్జి వారికి మూడేండ్ల జైలు, వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.

కిడ్నాపర్ల అరెస్ట్..!

రెండేళ్ల బాలుడిని తల్లి వద్దకు చేర్చిన పోలీసులు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 19(నమస్తే తెలంగాణ): మూడురోజుల క్రితం అఫ్జల్‌గంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కిడ్నాపైన రెండేళ్ల బాలుడిని స్థానిక పోలీసులు ఫిర్యాదు అందిన 48 గంటల్లో రక్షించారు. ఆ బాలుడిని అమ్ముదామని లేదా భిక్షాటన కోసం వాడుకుందామని ప్రయత్నించిన నలుగురు నిందితుల్లో ముగ్గురిని అరెస్ట్ చేశామని, మరొకరు పరారీలో ఉన్నట్లు ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి తెలిపారు. బుధవారం విలేకరుల సమావేశంలో కిడ్నాప్‌కు సంబంధించిన వివరాలను అడిషనల్ డీసీపీ నర్సయ్య, సుల్తాన్‌బజార్ ఏసీపీ శంకర్‌లతో కలిసి తెలిపారు. షేక్ అమెర్ అలియాస్ తార మద్యం మత్తులో ఉన్న తల్లిదండ్రులను వెతికి వారి వద్ద ఉన్న పిల్లలను తన ముఠా సాయంతో కిడ్నాప్ చేసి పిల్లలు లేని వారికి, పిల్లలతో భిక్షాటన చేయించే వారికి అమ్ముతాడు. ఐదురోజులక్రితం కడప జిల్లా మైలవరం మండలం బద్వేల్ గ్రామానికి చెందిన బండెల దేవి అనే మహిళ తన రెండేళ్ల కుమారుడు ప్రేమ్‌తో కలిసి నగరానికి పని కోసం వచ్చింది. ఈనెల 15న ఆమె గౌలిగూడ ఫుట్‌పాత్‌పై మద్యం మత్తులో నిద్రిస్తుండగా ఆమె కుమారుడు ప్రేమ్‌ను దుండగులు కిడ్నాప్ చేశారు. తాను నిద్ర లేచిన తర్వాత వెతికితే కుమారుడు కనిపించకపోవడంతో అఫ్జల్‌గంజ్ పోలీసులకు ఈనెల 16న ఫిర్యాదు చేసింది. సీసీటీవీ ఫుటేజ్ చెక్ చేసిన పోలీసులు బాలుడి కిడ్నాపర్లను, వారి కదలికలను గుర్తించారు. మూడుటీమ్‌లుగా ఏర్పడి కిడ్నాపైన బాలుడిని రక్షించారు. ఈ కేసులో షేక్ అమీర్ అలియాస్ తార, మజిదాబేగమ్ , మహ్మదీబేగమ్‌లను అరెస్ట్ చేయగా అబ్దుల్ సల్మాన్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కిడ్నాపైన బాలుడిని తల్లివద్దకు సురక్షితంగా చేర్చారు. 48 గంటలలోనే కేసును ఛేదించిన ఇన్‌స్పెక్టర్లు మధుకుమార్, ఎన్‌రవిలతో పాటు ఎస్ఐ జగదీశ్‌ను ఉన్నతాధికారులు అభినందించారు.

ఇన్ స్టాగ్రామ్‌లో వైద్యురాలికి వేధింపులు

వెంగళరావు నగర్, ఫిబ్రవరి 19 : తనను దూరం పెట్టిందనే కోపంతో ఓ వైద్యురాలిని ఇన్స్టాగ్రామ్ ద్వారా వేధింపులకు గురి చేస్తున్న వ్యక్తిపై ఎస్సార్ నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లాకు చెందిన వైద్యురాలు(27) ఎస్సార్ నగర్ లోని ఓ హాస్టల్లో ఉంటూ అమీర్ పేట్ లోని ఓ ప్రైవేటు దవాఖానాలో జనరల్ ఫిజీషియన్ గా పనిచేస్తున్నది. ఈమెకు అదే దవాఖానాలో స్టోర్ ఇంచార్జి గా పనిచేస్తున్న కడపకు చెందిన చికాటి ప్రతాప్ నాయుడు (29)తో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లపాటు వీరు స్నేహంగా ఉన్నారు. అయితే ఉన్నట్టుండి వైద్యురాలి పై అనుమానం పెంచుకున్న ప్రతాప్ నాయుడు ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. ఇదంతా తట్టుకోలేని ఆమె అతన్ని దూరంపెట్టింది. అతని ఫోన్ నెంబరు కూడా బ్లాక్ చేసింది.ఈ కోపంతో ఆమెతో కలిసి దిగిన ఫోటోలను, ఆమె ఫోన్ నెంబర్ ను ఇన్ స్టాగ్రామ్ లో సృష్టించిన ఫేక్ ఐడీ ద్వారా అప్‌లోడ్ చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నాడు. దీంతో బాధితురాలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్. ఆర్. నగర్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సహజీవనానికి రూ.20లక్షల వెలకట్టాడు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 19: ప్రేమిస్తున్నానని, పెండ్లి చేసుకుంటానని నమ్మించాడు.. తీరా పెండ్లి విషయం ఎత్తేసరికి రూ.20లక్షలు ఇస్తా వదిలిపెట్టాలని ఆఫర్ ఇచ్చాడు. బంజారాహిల్స్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మాదాపూర్ కావూరి హిల్స్ ఆర్చిఐ కాలనీలో నివాసం ఉండే సాయి ప్రణీత్ పెగడ (26) ఓ ప్రైవేట్ కంపెనీలో సాఫ్ట్ వేర్ డెవలపర్ గా పనిచేస్తున్నాడు. 2023లో బెంగళూరులోని సంస్కృతి పీజీ హాస్టల్లో నివాసం ఉన్న సమయంలో ప్రొటెటిస్ట్ (కృతిమ అవయవాలు తయారు చేసే ఉద్యోగం) చేస్తున్న యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్త ప్రేమగా మారింది. అదే అదునుగా భావించిన ప్రణీత్ ఆమెను లైంగికంగా వశపరుచుకున్నాడు. అయితే గత ఏడాది నుంచి ఆమెను ప్రణీత్ క్రమంగా దూరం పెడుతూ వస్తున్నాడు. దీంతో అనుమానం వచ్చి ఆరాతీసి అతన్ని నిలదీయగా తనను వదిలిపెట్టాలని లేకుంటే చంపేస్తానంటూ బెదిరించాడు. రూ.20లక్షలు ఇస్తానని, తన జోలికి రావద్దని చెప్పాడు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితురాలు విషయాన్ని కుటుంబ సభ్యులకు వివరించగా, వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మెషీన్‌లో చీర ఇరుక్కుపోయి...

అనిత్(ఫైల్‌ఫోటో)

మైలార్‌దేవ్‌పల్లి, ఫిబ్రవరి 19: పనిచేస్తున్న చోట ప్రమాదవశాత్తు మెషీన్‌లో చీర ఇరుక్కుపోయి. ఓ మహిళ మృతి చెందిన సంఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై సత్యకుమార్ తెలిపిన వివరాల ప్రకారం కాటేదాన్‌కు చెందిన మహేష్, అనిత్(30) భార్య భర్తలు. అనిత్ కాటేదాన్‌లోని కమల ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో స్వీపర్‌గా పని చేస్తున్నారు. బుధవారం కంపెనీలో ప్రాంగణంలో ఊడుస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు ఆమె చీర మెషీన్‌లో ఇరుక్కుపోయింది. దీంతో చీర ఆమె మెడకు బిగుసుకొని ఊపిరాడక అపస్మారక స్థితికి చేరుకుంది. విషయాన్ని గమనించిన సిబ్బంది ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు నిర్ధారించారు. విషయాన్ని స్థానికులు పోలీసులకు తెలపడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. యాజమాన్యంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్ తో ప్లంబర్ మృతి

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి19: విద్యుత్ షాక్ తో ప్లంబర్ మృతి చెందిన సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... వుడ్స్ కాలనీ లోని బహుళ అంతస్తుల భవన నిర్మాణం జరుగుతున్నది. భవనంలో ప్లంబింగ్‌పని కోసం అంబర్ పేట్ కు చెందిన అయాన్ ఖాన్(22) నాలుగో అంతస్తులో ప్లంబింగ్ పనులు చేసేందుకు వచ్చాడు. కాగా కింది అంతస్తు నుండి కరెంటు వైర్ ను పైకి తీసుకొని పని చేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తూ డ్రిల్లింగ్‌మిషన్ తగిలి అక్కడిక్కడే మృతి చెందాడు. నిర్మాణ సూపర్ వైజర్ మోహిన్ ఖాన్ ముందస్తు జాగ్రత్తల చర్యలు తీసుకోకపోవడం కారణంగా మృతి చెందాడని మృతుని బంధువులు ఫిర్యాదిచ్చారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

GOLD FINANCE



★మీ బంగారం మణప్పరం ముత్తూట్ మార్వాడీ షాప్స్ ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న మా డబ్బుతో, విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916 స్పాట్ క్యాష్
NT-330701

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739.
NT-326646

OLD AGE HOME



★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296.
NT-329032

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898.
NT-329018

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214.
NT-327471

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్.6304274859.
NT-326649

★ఘటకేసర్ @ ఔషాపూర్, కొండమడుగు మరియు బీబీ నగర్ వద్ద HMDA Plots & కమర్షియల్ Plots తక్కువ రేట్‌లో కలవు. Ph: 9704695889.
NT-330555

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర।। 9396882299.
NT-329051

★Srisailam Highway DTCP / Rera / Bank Loan Fecelities Commercial / Residential 100 Feet Road Facing Ready to Construction Plots. Ph: 8247506883 / 6301885921.
NT-329085

WANTED

jobs Apply Now!

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883.
NT-329207

★Wanted Marketing Associates/ Excutives/Telecallers for Sri Sai Suman Developers Earn Good income. 8247506883 / 6301885921.
NT-329086

WANTED

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం।।లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605.
NT-329061

WANTED TEACHERS

★Voxpop International School @ Miyapur is hiring Qualified, Trained & Experienced Teachers for All Subjects from PP to X Grade with decent Salary. Graduates & Post Graduates with PPTC, B.Ed. & 5 yrs. Experience can Walk-in: PP & Primary: 1/03/2025 & 2/03/2025: 9 am-2 pm Middle & Higher: 8/03/2025 & 9/03/2025: 9 am-2 pm. Ph: 9701511567.
NT-327032

WANTED SECURITY GUARDS

★అజీజ్ నగర్ సమీపాన ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్‌కి సెక్యూరిటీ గార్డులు కావలెను. Q: 10th, Age: 18-45, జీతం: 14K + Food + వసతి. స్టేషన్ (లేదా) గ్రామ సర్పంచి నుండి క్లియరెన్స్ లెటర్ Must. M.J. మూర్తి, 9849079995, 9848503670.
NT-327487

MULTIPLE EARNINGS

★Learn & Earn Training 4 Girls, Women, Boys, Men @ Your Free Time with Instant Profits in Gold, Currencies (All Countries), Lands (Flats, Villas, Shops, Hotels), Trading (O2C), SMS / Call: 8919835672.
NT-327481

CHANGE OF NAME

★I, NIDDERI VISHWANATH, C/o. N.Hirianna Pujari, R/o. H.No. 6-1-197, B-197, HUDA Complex, 2nd Floor, Vanastalipuram, K.V. Rangareddy District, Telangana, have Changed My Name from K VISHWANATH to NIDDERI VISHWANATH. Hence, I will be known as "NIDDERI VISHWANATH" for all purposes.
NT-330577

★I, hitherto known as ANIL J MORCHALE alias ANIL MORCHALE, Son of Jokhilal Morchhale, Residing at D-604, Jal Vayu Towers, Lower Tank Bund Road, Near Vaartha Press, Kavadiguda, Secunderabad, Hyderabad, Telangana-500 080, have Changed My Name and shall hereafter be known as ANIL JOKHILAL MORCHALE.
NT-327493

★I, Smt. KONGARI LAVANYA, W/o. K.Shanker Reddy, R/o. H.No. 2-2-1/6, Laxma Reddy Colony, Uppal, Medchal-Malkjgiri Dist. Changed My Name after My Marriage from CH. UMA RANI to KONGARI LAVANYA. Hence, I declare that My Names KONGARI LAVNAYA and CH. UMA RANI.
NT-329116

★I, KAMALAPALLY RAJVARDHAN REDDY, S/o, K.Srinivas Reddy, R/o. Flat No. 305, Arjun Arcade, Laxma Reddy Colony, Uppal, Medchal-Malkjgiri Dist. Changed My Name from KAMALAPALLY RENUKA REDDY to KAMALAPALLY RAJVARDHAN REDDY.
NT-329117

★I, SAMPADHA, W/o. Harohalli Srivatsa Sravan, R/o. F-506, Accurate Wind Chimes, Narsingi Main Road, Narsingi, Hyderabad-500 089, have Changed My Name to SAMPADHA JOSHI HAROHALLI for all purposes.
NT-13303

CHANGE OF NAME

★I, BESTIN VARGHESE, Son of Varghese P.K., Residing at H.No. 199F, Ward 1, Balabhavan Road, Vazhakulam, Manjalloor, Ernakulam, Kerala, hereby declare that My Mother's Name is mentioned as SHANTY VARGHESE on My Educational Certificates and birth Certificate, while it appears as SHANTI VARGHESE on her Aadhaar Card. Both Names refer to the same person.
NT-329118

పేరు మార్పు

★షేక్ భాదర్ బీ, భర్త: మస్తాన్, నివాసం: ఇం.నెం. 8-5-162/1/B/1, మల్లికార్జున కాలనీ, రోడ్ నెం. 4, ఓల్డ్ బోయిన్‌పల్లి, బాలానగర్ మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ అను నేను ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా అసలు పేరు షేక్ భాదర్ బీ మరియు నా కొడుకు మూబూబ్ బాషా షేక్ సర్వీస్ రికార్డులలో భాదర్ బీ అని తప్పుగా వేర్పబడినది. పైన తెలిపిన రెండు పేర్లు ఒకే వ్యక్తికి చెందినవి.
NT-316345

పాస్‌పోర్ట్ పోయినది

★శ్రీనివాస రాజు పెనుశ్ర, S/o. సత్యనారాయణ రాజు, D.No. 3-427, భూపాష్ బస్తీ, సూరారం కాలనీ, కాలనీ బస్టాప్ దగ్గర, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, పిన్-500 055, పాస్‌పోర్ట్ నెంబర్: H1863562 (Issue తేదీ: 27/11/2008 నుండి 26/11/2028, RPO హిమాయత్‌నగర్) అను నేను, సూరారం బస్టాప్ నుండి అమీర్‌పేట్‌కు వెళుతుండగా నా ఒరిజినల్ పాస్‌పోర్ట్ పడిపోయింది. తర్వాత ఎంత వెతికినా నాకు అది దొరకలేదు. దొరికినవారు పైన పేర్కొన్న చిరునామాకు లేదా క్రింది సెల్ నెంబర్‌కు కాల్‌చేసి దెబియర్ చేయవల్సి, నా మొబైల్ నెంబర్: 9490350147.
NT-43633

LOST

★I, KAMBAMMETTU BRAHMAJI RAO GANDHI, S/o. Late Vishnu Vardhana Rao, R/o. Flat No. 310, Lakshmi Majestic Plaza, Mayuri Nagar, Miyapur, Hyderabad. I Lost one Page No. 4 of My Sale Deed bearing No. 5303 of 1981, Dated 21-12-1981, Registered at SRO Uppal, while I went for Xerox at Anandbagh X Roads to Malkajgiri My Home (Date: 22/09/2024). I Lost the said Page No. 4. If found, please inform to My Mobile No. 9705526717.
NT-1778

★I, DASARAJU BHAVANI, W/o. Late Sri D.Sri Hari, D/o. Late M.Bhushan Rao, R/o. H.No. 3-8-371/4/501, Flat No. 501, Road No. 6, Suryodaya